RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక : 39 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | గురువారం 08-01 -2026 | పేజీలు -6 | వెల: రూ. 05.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

- కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- ఓటర్ల జాబితాల సవరణ, అభ్యంతరాలపై షెడ్యూల్
- జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశం
- 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం
- ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశం

### అధికారులను సన్నద్ధం చేసిన కమిషనర్





**హైదరాబాద్,-07జనవరి అక్షర వేదం**

తెలంగాణలో ఇటీవలే గ్రామ పంచాయతీ ఎన్నికలు సమమర్థంగా నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల సంఘం.. తాజాగా మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) కసరత్తు చేస్తోంది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. అందుకోసం బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్

-మిగతా 2 లో




## మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో..

- 12న పీఎస్ఎల్వీ-సీ62 లాంఛ్
- ఈ రాకెట్ ద్వారా డీఆర్డీవో రూపొందించిన ఈఓఎస్-ఎన్1 శాటిలైట్ ను అంతరిక్షంలోకి పంపనున్నారు.
- ఈ ప్రయోగాన్ని ప్రజలు నేరుగానే కాకుండా, డిజిటల్ గా చూసేందుకు కూడా ఇస్రో ఏర్పాట్లు




## అమెరికాలో చట్టవిరుద్ధ పనులు చేయకండి

- అది మీ వీసాపై ప్రభావం చూపుతుంది
- భారతీయ విద్యార్థులకు అమెరికన్ ఎంబసీ హెచ్చరిక


**న్యూఢిల్లీ --07జనవరి అక్షర వేదం**

ఇండియాపై అమెరికా కక్ష కట్టినట్లే ఉంది. ఇటీవల అగ్రరాజ్యం వ్యవహరిస్తోన్న తీరు చూస్తుంటే అట్లే అనిపిస్తోంది. ఒకవైపు సుంకాల పేరుతో ఇండియాపై ట్రంప్ ఇష్టారీతిన టారిఫ్స్ విధిస్తుంటే.. మరోవైపు భారతీయ విద్యార్థులపై అమెరికా కఠిన ఆంక్షలు విధిస్తుంది. తాజాగా మరోసారి ఇండియన్ స్టూడెంట్స్‌కు అమెరికా వార్నింగ్ ఇచ్చింది. ఈ మేరకు న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికాలో చదువుతున్న భారతీయ విద్యార్థులు ఏదైనా

-మిగతా 2 లో

## పోలవరం 87శాతం పనులు పూర్తి

- అధికారులతో కలిసి పనులు పరిశీలన
- మిగిలిన పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశం
- పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు



**అమరావతి,-07జనవరి అక్షర వేదం**

పోలవరం ప్రాజెక్టులో 87 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని.. గడువులోగా మిగిలిన పనులన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఎడమ కాలువ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. కుడి కాలువ ద్వారా కొల్లేరు ప్రాంతాలకు సైతం నీరు వెళ్లేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. ఏరియల్ సర్వే చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణ

-మిగతా 2 లో



## చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

- వెనిజువెలా కొత్త అధ్యక్షురాలుకు ట్రంప్ హెచ్చరికలు
- కోడై కూస్తున్న అంతర్జాతీయ మీడియా

**వాషంగ్టన్,**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండో దఫా పాలనలో విదేశాంగ విధానం ద్వారా తన ఆకాంక్షలను తీర్చుకునే పనిలో పడ్డారు. రాత్రికి రాత్రి వెనెజువెలాపై కమాండో దాడి జరిపి ఆ దేశ అధ్యక్షుడిని, ఆయన భార్యను బందీలుగా అమెరికాకు తరలించి ట్రంప్ తన పంతం నెరవేర్చుకున్నారు. అంతటితో ఆగని ట్రంప్.. దక్షిణ అమెరికా దేశాన్ని మొత్తం తానే నియంత్రిస్తున్నట్లు ప్రకటించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ ప్రభుత్వానికి ట్రంప్ కీలక హెచ్చరికలు చేసినట్లు తెలుస్తోంది. వెనెజువెలా కొత్త నాయకత్వం చైనా, రష్యా, ఇరాన్, క్యూబాలతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలని హెచ్చరించినట్లు సమాచారం. అంతేకాదు, చమురు ఉత్పత్తిలో అమెరికాతో మాత్రమే భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా హెవీ క్రూడ్ ఆయిల్ విక్రయాల్లో అమెరికాకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా

-మిగతా 2 లో

## డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

### అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ పారిపోయింది



- అన్ని వేళ్లూ ఒకేవైపు చూపిస్తున్నా చర్యలేవీ
- బిజెపి మాత్రమే సమర్థ విపక్షంగా పనిచేసింది
- మెదక్ ఎంపి రఘునందన్ రావు

**మెదక్, -07జనవరి అక్షర వేదం**

ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ డైలీ సీరియల్‌లా సాగుతోందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం.రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం మెదక్‌లో రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు డైలీ సీరియల్‌లా సాగుతోందని వ్యంగ్యంగా అన్నారు. కొండను తవ్వి ఎలుకను ఈ సిట్ పడుతుందో లేదో అంటూ సందేహం వ్యక్తం చేశారు. డేటాను సర్వీస్ ప్రొవైడర్ల వద్ద తీసుకోవచ్చునని అభిప్రాయపడ్డారు. నేడు కొండల్ రెడ్డి, రేపు ఆయన డ్రైవర్ ఇలా ఎన్నాళ్లు అంటూ? సిట్ వ్యవహారశైలిపై ఆయన కొంత అసహనం

-మిగతా 2 లో



## ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

- ముగ్గురు మంత్రులు ఉన్నా ఒరిగిందేమి లేదు
- బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

**ఖమ్మం, -07జనవరి అక్షర వేదం**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఇక్కడి ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ మాట్లాడారు. నాడు ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడం కోసం కేసీఆర్‌గారు సీతారామసాగర్ ప్రాజెక్టును నిర్మించతలపెట్టి 90 శాతం పనులను పూర్తిచేశారని గుర్తుచేశారు.

-మిగతా 2 లో




## ఐబొమ్మ రవికి షాక్..

- 5 బెయిల్ పిటిషన్లు కొట్టివేసిన నాంపల్లి కోర్టు
- బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని వాదన
- కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు వేల్లడి

**హైదరాబాద్**

పైరసీ వెబ్‌సైట్ 'ఐబొమ్మ' నిర్వాహకుడు ఇమంది రవికి నాంపల్లి కోర్టులో చుక్కెదురైంది. అతడి బెయిల్ పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని రవి కోర్టును ఆశ్రయించాడు. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అతడికి విదేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే దేశం దాటి వెళ్లిపోయే అవకాశం ఉందని తెలిపారు. విచారణ జరిపిన న్యాయస్థానం రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఐదు కేసుల్లో బెయిల్ ఇవ్వాలని ఐ బొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి ఇటీవల నాంపల్లి కోర్టును ఆశ్రయించాడు. ఈ బెయిల్ పిటిషన్లపై బుధవారం నాడు నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తాను హైదరాబాద్ వదిలి వెళ్లనని.. పోలీసు విచారణకు సహకరిస్తానని రవి కోర్టుకు తెలిపారు. ఇకపై పైరసీ చేయనని మొర పెట్టుకున్నాడు.

-మిగతా 2 లో

## సీఎం కప్ క్రీడల పోస్టర్ ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి

- మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి
- ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి.. ...ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు



**హైదరాబాద్ -07జనవరి అక్షర వేదం**

సీఎం కప్-2025 సెకండ్ ఎడిషన్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, సోనీబాల తదితరులు పాల్గొన్నారు. ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి, 28 నుంచి31 వరకు మండలస్థాయి, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయి, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయి, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగనున్నాయి. మొత్తం 44 రకాల క్రీడల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడించారు.

# ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు ?

మొదటి తరువాయి

కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ష్రాష్ట్ర వ్యాప్తంగా గతేడాది డిసెంబర్‌లో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం విజయవంతంగా నిర్వహించింది. తాజాగా.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేపట్టింది. అందుకోసం జిల్లా, మున్సిపల్ ఉన్నతాధికారులతో ఎస్ఈసీ కీలక సమావేశం నిర్వహించింది. ఈ మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో జరుగుతాయని ఒక చర్చ సైతం సాగుతోంది. ఈ క్రమంలో తాజా ఆదేశాల మేరకు జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది. బ్యాలెట్ బాక్సులు, అవసరమైన సామగ్రి సిద్ధం చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎస్ఈసీ ఆదేశించింది. ఇక 2019 నాటి ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని స్పష్టం చేసింది. పోలింగ్ స్టేషన్లలో బీఎల్‌వోల ద్వారా ఓటర్ల వివరాలను పరిశీలన చేయాలని సూచించింది. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు నమోదు, మార్పులకు అవకాశమిచ్చిందని వివరించింది. ఎఫ్ఎస్‌టీ, ఎస్–ఎస్‌టీ బృందాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల నియమావళిని కఠినంగా అమలు చేయాలని జారీచేసిన ఆదేశాల్లో ఎస్ఈసీ స్పష్టం చేసింది. జనవరి 12 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ, 13 వరకు అభ్యంతరాల పరిశీలన ప్రారంభం, 16న ఓటరు జాబితా విడుదల చేయాలని ఆదేశం ఇచ్చారు.



సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపె కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశర చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్లు నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

# డైలీ సీరియల్‌లా ఫోన్ ట్యాపింగ్ విచారణ

మొదటి తరువాయి

వ్యక్తం చేశారు. కర్త, కర్మ అన్ని ఒకరివైపే వేలు చూపిస్తున్నాయని.. కానీ ఆయనను పిలిచేందుకు భయపడుతున్నారంటూ రఘునందన్ పరోక్షంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ తతంగమంతా ఎన్నికల కోసం పిలుస్తున్నట్లుగా ఉందన్నారు. ఃసాఎః కాస్తా అఎః(కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్)లా మారిందంటూ ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫస్ట్ బాధితుడిని తానేనని గుర్తు చేశారు. మొక్కుబడిగా ఐదు రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిం దంటూ రాష్ట్ర ప్రభుత్వంపై రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీని బాయ్‌కాట్ చేసి.. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పూర్తి వైఫల్యం చెందిందని విమర్శించారు. నీటి అంశాలపై చర్చకు పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే.. బీఆర్ఎస్ పార్టీ భయపడి పారిపోయిందని పేర్కొన్నారు. తమ సంఖ్య తక్కువ ఉన్నా గట్టిగా పోరాడి.. పాలక పక్షాన్ని బీజేపీ నిలదీసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపి శాసనసభా పక్ష నేత మహేశ్వర రెడ్డిని అభినందిస్తున్నానని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తుంటే.. 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా సభలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పాలమూరు జిల్లా మీద, కృష్ణా జలాల మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఇదంటూ అధికార పార్టీ సభ్యులపై నిప్పులు చెరిగారు. కొంతమంది తమ పార్టీ నుంచి వలసపోతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆలోచించుకోవాలంటూ వలస నేతలకు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. యెన్నెం శ్రీనివాస రెడ్డి కూడా తమ పార్టీ నుంచి వెళ్లిన వారేనని గుర్తు చేశారు. ఆలోచించుకోవాలంటూ ఆయనకు హితవు పలికారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్‌లపై పోరాడేది.. ప్రజల పక్షాన ఉండేది బీజేపీ మాత్రమేనని ఎంపీ స్పష్టం చేశారు. తమ పార్టీలో కొత్త పాత అనేది ఏమీలేదని కుండబద్దలు కొట్టారాయన. కల్వకుంట్ల కవిత పార్టీ స్థాపిస్తే.. దేశంలో 6202వ పార్టీ అవుతుందన్నారు. ఎవరు కొత్త పార్టీ పెట్టిన తాము స్వాగతిస్తామని స్పష్టం చేశారు. ఒక నటుడు సినిమాకు టికెట్ల ధర పెంచి మరో నటుడికి పెంచకపోతే అది పక్షపాతం అవుతుందన్నారు. అందరికీ ఒకటే రూల్ ఉండాలి.. అన్ని సినిమాలకు ఒకటే రూల్ ఉండాలని రఘునందన్ తెలిపారు.

## ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్

# చేసిందేమీ లేదు

మొదటి తరువాయి



ఖమ్మం జిల్లాలో 7.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని, గోదావరి జలాలపై పూర్తి హక్కులు ఖమ్మం జిల్లాకే దక్కాలని నాడు కేసీఆర్ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు కమీషన్‌లకు కక్కుర్తిపడి ప్రాజెక్టును పక్కనపెట్టారని మండిపడ్డారు. ఆ ముగ్గురు మంత్రులు ప్రజలకు మేలు చేయగల మొనగాళ్లు కాదని, మోసగాళ్లని కేటీఆర్ విమర్శించారు. వారు 30 శాతం చొప్పున కమీషన్‌లు వసూలు చేసి జేబులు నింపుకోవడమే తప్ప జిల్లాకు పనికొచ్చే పనులు ఒక్కటి కూడా చేయడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల సమయంలో ఈస్ట్‌మన్ కలర్‌లో సినిమా చూపెట్టారని, ఇదిస్తాం.. అదిస్తాం అని నోటికొచ్చిన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా ఏదీ ఇవ్వలేదని విమర్శించారు. అశ్వారావుపేటలో ఒక్క సీతారామసాగర్ ప్రాజెక్టు ద్వారా 1.30 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేలా కేసీఆర్ డిజైన్ చేశారని కేటీఆర్ చెప్పారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 40 వేల ఎకరాలకు, ఇల్లందు నియోజకవర్గంలో 20 వేల ఎకరాలకు, కొత్తగూడెంలో 10 వేల ఎకరాలకు, వైరాలో 20 వేల ఎకరాలకు నీళ్లిచ్చేలా కేసీఆర్‌గారు సీతారామ ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఆ ప్రాజెక్టును ప్రభుత్వం పక్కనపెట్టింది. ఈ రెండేళ్లలో ప్రభుత్వం చేసింది ఏమైనా ఉందంటే.. అది ఎగవేతలు, కూల్చివేతలు, పేల్చివేతలేని, కేటీఆర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్, రాజ్యసభ సభ్యుడు తదితరులు పాల్గొన్నారు.


# చైనా, రష్యాల, క్యూబాలతో దోస్తీ కట్ చేసుకో

మొదటి తరువాయి

పేర్కొంటోంది. వెనెజువెలా చమురు ఉత్పత్తిని పెంచుకోవాలంటే తాను పెట్టిన ఈ షరతులు పాటించాలని ట్రంప్ టీమ్ స్పష్టం చేసినట్లు ఏబీసీ న్యూస్ నివేదిక వెల్లడించింది. 'మొదట ఆ దేశం (వెనెజువెలా) చైనా, రష్యా, ఇరాన్, క్యూబాతో ఆర్థిక సంబంధాలను తెంచుకోవాలి. రెండోది.. వెనెజువెలా చమురు ఉత్పత్తిలో అమెరికాతో ప్రత్యేక భాగస్వామిగా ఉండేందుకు, భారీ ముడి చమురు విక్రయాల్లో అమెరికాకు అనుకూలంగా ఉండేందుకు అంగీకరించాలి' అని ట్రంప్ టీమ్ షరతులు పెట్టినట్లు సదరు నివేదిక పేర్కొంది.

# ఐబొమ్మ రవికి షాక్..

మొదటి తరువాయి




మరోవైపు కేసు దర్యాప్తు దశలో ఉన్నదని పోలీసులు కోర్టుకు తెలిపారు. అలాగే ఇమ్మడి రవికిరవికి పలు దేశాల్లో పౌరసత్వం ఉందని.. బెయిల్ ఇస్తే విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని పోలీసులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఐబొమ్మ రవి అభ్యర్థనను తోసిపుచ్చింది. ఐదు కేసుల్లోనూ బెయిల్ ఇచ్చేందుకు తిరస్కరించింది. ఆ బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.

# మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమైన ఇస్రో..

- 12న పీఎస్ఎల్వీ-సీ62 లాంఛ్
- ఈ రాకెట్ ద్వారా డీఆర్డీవో రూపొందించిన ఈఓఎస్-ఎన్1 శాటిలైట్ ను అంతరిక్షంలోకి పంపనున్నారు.
- ఈ ప్రయోగాన్ని ప్రజలు నేరుగానే కాకుండా, డిజిటల్ గా చూసేందుకు కూడా ఇస్రో ఏర్పాట్లు



**న్యూఢిల్లీ–**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఈ ఏడాది తొలి ప్రయోగానికి సిద్ధమైంది. జనవరి 12న పీఎస్ఎల్వీ–సీ62 రాకెట్ ను లాంఛ్ చేయనుంది. ఏపీలోని శ్రీహరి కోటలోని లాంచింగ్ ప్యాడ్ నుంచి 12న ఉదయం 10.17 గంటలకు ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో వెల్లడించింది. ఈ రాకెట్ ద్వారా డీఆర్డీవో రూపొందించిన ఈఓఎస్–ఎన్1 శాటిలైట్ ను అంతరిక్షంలోకి పంపనున్నారు. అలాగే, స్పానిష్ కు చెందిన ఒక స్టార్టప్ తయారు చేసిన కిడ్ (కెస్ట్రెల్ ఇనిషియల్ డెమాన్ స్ట్రేటర్) అనే చిన్న ప్రయోగాత్మక పరికరాన్ని కూడా ఈ రాకెట్ మోసుకెళ్లనుంది. దీంతోపాటు ఇండియా, మారిషస్, లక్సెంబర్గ్, యూఏఈ, సింగపూర్, యూరప్, అమెరికా వంటి దేశాలు రూపొందించిన 17 చిన్న ఉపగ్రహాలు, పరికరాల్ని కూడా ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలో ప్రయోగిస్తారు. ఈ ప్రయోగాన్ని ప్రజలు నేరుగానే కాకుండా, డిజిటల్ గా చూసేందుకు కూడా ఇస్రో ఏర్పాట్లు చేసింది. శ్రీహరికోటలోని ఎస్డీఎస్సీ షార్ వ్యూ గ్యాలరీ నుంచి నేరుగా వీక్షించే వీలుంది. ఇందుకోసం ప్రజలు ఆధార్ వంటి ఐడీల ద్వారా ఆన్ లైన్లో రిజిష్టర్ చేసుకోవచ్చు. ఇస్రో సంస్థ వరుస ప్రయోగాలతో అంతరిక్ష పరిశోధనలో దూసుకెళ్తున్న సంగతి తెలిసిందే. విదేశాలకు చెందిన ఉపగ్రహాల్ని కూడా అంతరిక్షంలో ప్రవేశపెడుతూ.. భారీ ఆదాయాన్ని తెచ్చిపెడుతూ సత్తా చాటుతోంది. గత డిసెంబర్లో ఎల్వీఎం3–36 రాకెట్ ప్రయోగించింది.

## అమెరికాలో చట్టవిరుద్ధ

# పనులు చేయకండి

మొదటి తరువాయి




ఉల్లంఘనలకు పాల్పడితే దేశ బహిష్కరణకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. అమెరికాలోకి ప్రవేశించడం ఒక హక్కు కాదని.. వీసా హోల్డర్లందరూ స్థానిక చట్టాలు, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెప్పింది. 'యుఎస్ చట్టాలను ఉల్లంఘించడం మీ స్టూడెంట్ వీసాపై తీవ్ర పరిణామాలు చూపించవచ్చు. రూల్స్ బ్రేక్ చేసి అరెస్ట్ అయినా, ఏదైనా చట్టాలను ఉల్లంఘించినా మీ వీసా రద్దు కావొచ్చు. దేశం నుంచి మిమ్మల్ని బహిష్కరించవచ్చు. అలాగే.. భవిష్యత్తులో యుఎస్ వీసాలకు మీరు అనర్హులుగా మారవచ్చు. నియమాలను పాటిస్తూ మీ ప్రయాణాన్ని ప్రమాదంలో పడేయకండి. యుఎస్ వీసా అనేది ఒక ప్రత్యేక హక్కు, పూర్తి హక్కు కాదు' అని యుఎస్ ఎంబసీ పేర్కొంది. అమెరికాలో ఉన్న సమయంలో విద్యార్థులు జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా ఉండాలని సూచించింది. ట్రంప్ రెండో అమెరికా పగ్గాలు చేపట్టాక కీలక మార్పులకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో స్టూడెంట్ వీసా ఒకటి. స్టూడెంట్ వీసా ఫీజులను భారీగా పెంచడం, తప్పనిసరి సోషల్ మీడియా తనిఖీ వంటి కఠిన ఆంక్షలు విధించారు. ట్రంప్ పరిపాలన ఆంక్షలతో స్టూడెంట్స్ అమెరికా వెళ్లడం కష్టతరంగా మారింది.

# పోలవరం 87శాతం పనులు పూర్తి

మొదటి తరువాయి

పనులపై ఉన్నతాధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అనంతరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. నిర్వాసితుల పునరావాసంతోపాటు ఆర్ అండ్ ఆర్ పనులపై దృష్టి కేంద్రీకరించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మే మొదటి వారంలో మళ్లీ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను తనిఖీ చేస్తానని వారికి సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు రాజమండ్రి నుంచి నేరుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. రాత్రికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో చంద్రబాబు డిన్నర్ మీటింగ్ జరగనుంది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను అమిత్ షా దృష్టికి సీఎం తీసుకెళ్లనున్నారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వేగవంతం చేయడంతోపాటు.. ఈ ప్రాజెక్ట్ నిర్మించడం వల్ల తమకు భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయంటూ పలు రాష్ట్రాలు ఇప్పటికే న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం నిర్దేశిరచుకున్న లక్ష్యం కంటే ముందే పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కేంద్రాన్ని చంద్రబాబు కోరే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అమిత్ షాతో ఈ భేటీ ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు.. విజయవాడకు బయలుదేరనున్నారు.

# సింగరేణి స్థాయి హాకీ విజేతగా శ్రీరాంపూర్ ఏరియా జట్టు..!

**- విజేత జట్టుకు ట్రోఫీ అందజేసిన జి.ఎం డి లలిత్ కుమార్**

అక్షరవేదం/గోదావరిఖని: జనవరి07


వర్క్ ఫీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి కంపెనీ స్థాయి హాకి క్రీడా పోటీలు జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నిర్వహించబడుచున్న హాకి క్రీడా పోటిలు గత రెండు రోజులుగా హెూరా హెూరిగా తలపడ్డాయి. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో శ్రీరాంపూర్ ఏరియా, మందమర్రి బెల్లంపల్లి ఏరియాల టీమ్ లు తలపడగా ఫైనల్స్ లో శ్రీరాంపూర్ ఏరియా హాకి క్రీడా కారులు విజేతలుగా నిలిచారు. మందమర్రి బెల్లంపల్లి ఏరియా ద్వీతీయ స్థానంలో నిలిచారు. ముగింపు వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతితులుగా ఆర్జీ-1 జిఎం డి. లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై విజేతలుగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా హాకి క్రీడా కారులకు కంపెనీ స్థాయి హాకి క్రీడా ట్రోపి 2025-26, బహుమతులను అందజేశారు. ద్వీతీయ స్థానంలో నిలిచిన మందమర్రి బెల్లంపల్లి ఏరియాలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ... సింగరేణి స్థాయి హాకి వార్షిక క్రీడా పోటిల్లో గత రెండు రోజులుగా హెూరా హెూరిగా తలపడుతూ విజేతలుగా నిలిచిన శ్రీరాంపూర్ ఏరియా జట్టుకు అభినందనలు తెలిపారు. ఆలాగే ద్వీతీయ స్థానంలో నిలిచిన మందమర్రి బెల్లంపల్లి ఏరియా, ఇతర ఏరియాల హాకి క్రీడాకారులు ఎంతో నైపుణ్యంలో తలపడ్డారని భవిష్యత్తులో మరింత మెలకువ ఓర్పుతో ఆడాలని అభినందనలు తెలిపారు. గెలుపోటములు సహజం కావని ఈ క్రీడ పోటీలు జీవితంలో ఎదుగుదలకు ఆత్మ స్థైర్యానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడా స్పూర్తిని పొందాలని ఓడిన వారు గెలిచిన వారిని స్పూర్తిగా తీసుకొని లోటుపాట్లను సవరించుకొని ముందుకు సాగాలని జిఎం తెలిపారు. సింగరేణి స్థాయి పోటీలలో గెలుపొందిన శ్రీరాంపూర్ జట్టును కోల్ ఇండియా స్థాయి పోటిలకు పంపడం జరుగుతుందని తెలిపారు. అక్కడ కూడా తమ ప్రతిభ ప్రదర్శించి సింగరేణి స్థాయిని ఇనుమడింపజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, ఎస్ ఓటు జిఎం కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, ఏ. సురేష్ డిస్ట్రిక్ యూత్ స్పోర్ట్ ఆఫీసర్, డాక్టర్ ఇ. మనోహర్ యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్, అధికారుల సంఘం ప్రతినిది పెరుమాళ్ళ శ్రీనివాస్, హనుమంతరావు, శ్రావణ్ కుమార్, ఆనందరావు, ఎం.వీరా రెడ్డి, లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష చంద్ర శేఖర్, సేవా కార్యదర్శి బీనా సింగ్, రజిత, రెఫరీలు ఎండీ.అలియాస్ ఖాన్, అరిఫుల్లా ఇమామ్, స్పోర్ట్స్ సూపర్వైజర్లు కార్పొరేట్ పోనెట్, జాన్ వెస్లీ, పర్స శ్రీనివాసులు, అశోక్, నరేంద్ర రెడ్డి, హెచ్ రమేష్, కొ ఆర్డినేటర్ సామల సత్యనారాయణ, సింగరేణి స్థాయి అన్ని ఏరియాల హాకి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.






# కేటీఆర్.. నీ అహంకారం తగ్గించుకో

**కాంగ్రెస్ సీనియర్ నేత జంగిటి విద్యానాథ్ ఆగ్రహం**



బచ్చన్నపేట జనవరి 07(అక్షరవేదం)

జనగామ పర్యటనలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల అధికారంలో జనగామ అభివృద్ధిని విస్మరించిన కేటీఆర్కు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కులేదని మండిపడ్డారు. కేటీఆర్ తన అహంకారపూరిత మాటలు కట్టిపెట్టాలని,లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.బుధవారం బచ్చన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జనగామ వేదికగా కేటీఆర్ చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా. ఖండిస్తున్నామన్నారు.పదేళ్ల అధికారంలో ఉండి కూడా జనగామ ప్రాంతాభివృద్ధిని గాలికొదిలేశారని,సామాన్య ప్రజలకు సంక్షమ ఫలాలు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. "మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ స్థాయి నుంచి పోరాటాలు చేసి ఈ స్థాయికి ఎదిగారని.అలాంటి ప్రజా నాయకుడిపై గానీ,రాహుల్ గాంధీపై గానీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు" అని ఆయన హెచ్చరించారు.బిఆర్ఎస్ హయాంలో ప్రజలను పట్టించుకోని వారు,నేడు కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షమ పథకాలను చూసి ఓర్వలేక మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.?కేటీఆర్ వెంటనే తన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,లేదంటే బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని విద్యానాథ్ స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రజలు తమ ఓటు ద్వారా కేటీఆర్ అహంకారానికి సమాధానం చెప్పారని,భవిష్యత్తులో ఆ పార్టీకి ఉనికి ఉండదని ఆయన పేర్కొన్నారు.

# శ్రీనివాస థియేటర్‌ను ప్రారంభించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

అక్షర వేదం/ వనపర్తి ప్రతినిధి/ సురేష్ :

వనపర్తి పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీనివాస థియేటర్‌ను థియేటర్ యజమాని సుదర్శన్ గారి ఆహ్వాన మేరకు బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి థియేటర్‌ను ప్రేక్షకులకు అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, థియేటర్ యాజమాన్యం, సినీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆధునిక సౌండ్ సిస్టమ్, డిజిటల్ ప్రొజెక్షన్, విశాలమైన సీటింగ్ ఏర్పాట్లతో థియేటర్‌ను అత్యాధునికంగా నిర్మించినట్లు యాజమాన్యం వెల్లడించింది.ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వినోద సౌకర్యాలు అందుబాటులోకి రావడం ఆనందకరమని పేర్కొన్నారు. ఇలాంటి థియేటర్లు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.థియేటర్ ప్రారంభోత్సవం అనంతరం తొలి సినిమా ప్రదర్శనకు ప్రేక్షకులు ఉత్సాహంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విన్నవించారు. థియేటర్లో స్ఫూర్తిదాయకమైన చిత్రాలు ప్రదర్శించి సమాజాన్ని చైతన్యపరిచే విధంగా యజమాన్యం ఏకగ్రత చూపించాలని సూచించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రోహిత్,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, గోపాల్ పేట్ మండల్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి, వనపర్తి మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మాడల్ హాస్టల్ ను సందర్శించిన జీసీడీవో గౌసియాబేగం



బచ్చన్నపేట, జనవరి 07(అక్షరవేదం)

మండల కేంద్రంలోని బచ్చన్నపేటలో ఉన్న మాడల్ బాలికల హస్టల్ ను బుధవారం.జనగామ జీసీడీవో గౌసియాబేగం సందర్శించారు. మద్యాహ్నం ఆమె హాస్టల్ను సందర్శించి హాజరు రిజిస్టర్ను పరిశీలించారు. అనంతరం వంటగదికి వెల్లి వంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బాలికలకు మెనూ ప్రకారం భోజనం వడ్డించాలన్నారు. పౌష్టికరమైన భోజనం అందించాలన్నారు.అదే విధంగా పలు గదులకు శిథిలమైన దర్వాజలను అమె పరిశీలించి వెంటనే వాటిని మరమ్మత్తు చేయించాలని వార్డెన్ కు సూచించారు.గదుల్లోకి క్రిమి కీటకాలు రాకుండా జాగ్రత్తలు.పాటించాలన్నారుబాలికలు వారి తల్లితండ్రులనువదిలి హస్టల్కు వచ్చినందున ఇంటి మాదిరిగా బోజనం, వసతులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఆమె వెంట కేర్టేకర్ అన్నపూర్ణ,హెడ్ కుక్ తేలుకంటి విజయ, అసిస్టెంట్ కుక్ కోన కవిత, నైట్ వాచ్మెన్ మౌనిక, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

అక్షర వేదం, మంచిర్యాల, జనవరి 07

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షంచాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షంచాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇన్ ఎకార్స్ అక్షయ సి.ఎస్.ఏ షాద్ నగర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





అక్షర వేదం/షాద్ నగర్,హైదరాబాద్:- జనవరి 7.

హైదరాబాద్ సమీపంలోని షాద్ నగర్ లో సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముందస్తుగా ఈ నెల10వ తేది శనివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇన్ ఎకార్స్ అక్షయ సియస్ఏ షాద్ నగర్, ఆధ్వర్యంలో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కందగట్ల శ్రీనివాసరావు గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా.. అంటే,వేష,భాష,తెలుగు వంటకాలు తదితర విషయాలపై మరోసారి ఈ తరం వారికి గుర్తుతెచ్చేలా సాంప్రదాయ వంటకాలు (ఉదయం అల్పాహారం నుండి మధ్యాహ్నం భోజనం మరియు సాయంత్రం అల్పాహారం వరకు వరకు) అలాగే వ్యవసాయ పర్యటన, ఎద్దుల బండి ట్రాక్టర్ సవారీ,రైతు మార్కెట్, హరిదాసు,గంగిరెద్దు ప్రదర్శనలు,గోరింటాకు అలంకరణలు తదితర ప్రత్యేక ఆకర్షణలెన్నో రూపొందిస్తున్నారు.అదే విధంగా అక్కడి పరిసరాలశీతా,పైరు పచ్చలతో ముస్తాబై ఉండటం మూలాన ఆ సరిహద్దుల్లోని ఊహా చిత్రాలు,భావచిత్రాలు మనసును ఆహ్లాద పరుస్తాయి.ఈ సంబరాల్లో పాల్గొనేవారు (in.book-myshow.com/activities/..) ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చు.

## జిల్లా కలెక్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపిఅధ్యక్షుడు రామాంజనేయులు



**అక్షర వేదం/ జోగులాంబ గద్వాల:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, జిల్లా మహిల మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్,పట్టణ అధ్యక్షురాలు రజక జయ శ్రీ, జిల్లా బిజెపి మీడియా ఇంచార్జి తెలుగు కేశవ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు దబ్బిలేటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రివర్యులు, శ్రీమతి సత్యవతి రాథోడ్ ని కలిసిన చిమ్లతండా నూతన సర్పంచ్ దారావత్ సంకు రాధాకృష్ణ



**అక్షర వేదం మహబూబాబాద్ జిల్లా ,కురవి మండలం,చిమ్ల తండ గ్రామం:-జనవరి 7.**
డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలంలోని చిమ్లతండా గ్రామ నూతన సర్పంచ్ దారావత్ సంకు రాధాకృష్ణ ఈరోజు మాజీ మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న కురవి మండల బిఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను నాయక్,భద్రు,చింగా నాయక్ తదితరులు.'

## పలు అభివృద్ధి పనులు ప్రారంభంచిన మంత్రి వివేక్



**అక్షర వేదం, మందమర్రి జనవరి 07**
మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిదిలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి ప్రారంబించారు. బుధవారం పట్టణంలో పర్యటించిన ఆయన ఆర్కే1ఎ సమీపంలో 15 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో చేపడుతున్న క్రిస్టియన్ శ్మశాన వాటిక నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన టవర్ వ్యాగన్ వాహనాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని త్వరలోనే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభించి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, డిసిసి ప్రెసిడెంట్ పిన్నింటి రఘునాథరెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ అజీజ్ లు పాల్గొన్నారు.

### డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫషియొద్దీన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు



**అక్షర వేదం/హైదరాబాద్:- జనవరి 7**
ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. జాటోత్ రామచంద్రనాయక్ ని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ బాబా ఫషియొద్దీన్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా సంక్షమ కార్యక్రమాలు, స్థానిక అభివృద్ధి అంశాలు, బోరబండ నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై చర్చించారు. ప్రజల సంక్షమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను క్షత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.ప్రజా ప్రతినిధులుగా సమన్వయంతో పని చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధిని సాధించేందుకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఘనంగా గంగపుత్ర చైతన్య సమితి ఏడవ వార్షికోత్సవం

**-స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన గంగపుత్ర ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం**




**హైదరాబాద్, జనవరి 07 (అక్షర వేదం) :** గంగపుత్ర చైతన్య సమితి ఏడవ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అధ్యక్షతన గంగపుత్ర సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లకు ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది. ప్రారంభోపన్యాసం చేసిన స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర విచ్చేసిన బంధువులకు శుభాకాంక్షలు తెలిపి అతిథులను, మండల, జిల్లా, రాష్ట్ర గంగపుత్ర నాయకులను ఆహ్వానించారు.అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా గంగపుత్రులు రాజకీయ చైతన్యంతో పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేసినందుకు అభినందనలు తెలియజేశారు. ఓడిన వారికి అనుభవంగా తీసుకుని భవిష్యత్తులో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని, గెలిచిన వారు దొరికినటువంటి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షంచారు. అలాగే రాజకీయంగా ఎదగడం ద్వారా కులానికి, ప్రభుత్వానికి వారధులుగా ఉండాలని కుల నాయకులకు సూచించారు.బీసీ లలో రిజర్వేషన్ విభజన జరగపోవడం వలన బీసీలలోని పెద్ద కులాల చేతులలోనే ఎక్కువ మంది గంగపుత్రులు ఓడిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. కావున రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ, మునిసిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీల ఏబీసీడీ వర్గీకరణ అమలు చేసి గంగపుత్రుల దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం గంగపుత్ర కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ కార్పోరేషన్ కు వెంటనే చైర్మన్ ను ప్రకటించి, వెయ్యికోట్ల నిధులు కేటాయించి గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని, అలాగే గంగపుత్ర ఆత్మగౌరవ భవన నిర్మాణంకు వెంటనే పదికోట్ల రూపాయలు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సంప్రదాయ మత్స్యకారులమైన బెస్త గూండ్ల గంగపుత్రుల కులవృత్తి అక్రమ జీవోలతో అఫీషియల్ గా దోపిడికి గురౌతున్నదని, ప్రత్యేక రక్షణ చట్టం ద్వారా కులవృత్తికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అత్యంత వెనుకబడిన సంచార, అర్ధ సంచార, బిక్షటన కులాలున్న బీసీ ఏ రిజర్వేషన్ కేటగిరీలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా బలంగా ఉన్నటువంటి ఇతర కులాలను బీసీ ఏ రిజర్వేషన్ కేటగిరీలో చేర్చవద్దని కోరారు. తెలంగాణ ఫిషరీస్ చైర్మన్ మాట్లాడుతూ గంగపుత్ర జాతి రాజకీయంగా ఎదగాలని, ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు వచ్చే వారికి అండగా ఉంటానని, గెలిచిన వారికి శుభాకాంక్షలు పోటీ చేసిన వారికి అభినందనలు తెలిపారు. అలాగే నేను పుట్టిన మత్స్యకార కులానికి ఎట్టిపరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వనని, బీసీ ఏ రిజర్వేషన్ లోకి ఇతర కులాలు రాకుండా అడ్డుగోడలా ఉంటానని, కులవృత్తికి రక్షణ కల్పించే విధంగా త్వరలో ముఖ్యమంత్రితో కుల సంఘాల నాయకులను కూర్చోబెడతానని, గంగపుత్ర ఆత్మగౌరవ భవనం త్వరలో పూర్తయ్యే విధంగా, గంగపుత్ర కార్పోరేషన్ కు నిధులు కేటాయింపజేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ గంగపుత్ర మాట్లాడుతూ కులం రాజకీయంగా ఎదగాలని, పోటీ చేసిన గంగపుత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గంగపుత్ర చైతన్య సమితికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు ఇటువంటి కార్యక్రమం గంగపుత్ర జాతిలో ఇప్పటివరకు జరగలేదని, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఈ సన్మాన సభను నిర్వహించిన గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా గెలుపొందిన, పోటీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ సన్మాన సభకు రాష్ట్ర ఐటీ మంత్రి వర్యులు, శ్రీధర్ బాబు, అటవీ శాఖ మాత్యులు కొండా సురేఖ, బీసీ సంక్షమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ గంగపుత్ర, ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ తెలంగాణ గంగతెప్పోత్సవ కమిటీ అధ్యక్షులు మల్కు మహేందర్ బాబు, బీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, బీసీ పొలిటికల్ ఫ్రంట్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, ఉపాధ్యక్షులు చింతకింది రవి గంగపుత్ర, రాచకట్ల దీపక్ గంగపుత్ర, పూస శ్రీనివాస్ గంగపుత్ర, కోశాధికారి మానుకొల సురేష్ గంగపుత్ర, కార్యదర్శి ఎర్రబోయిన ప్రవీణ్, కుంట ప్రవీణ్ గంగపుత్ర, పూస రవి గంగపుత్ర శ్రీకాంత్ గంగపుత్ర ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు చెర్క అంజయ్య గంగపుత్ర, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కన్వీనర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉట్నూర్ బాలయ్య గంగపుత్ర, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బిజ్జి రాజయ్య గంగపుత్ర, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సిరికొండ రవీందర్ గంగపుత్ర, దావెల రవి గంగపుత్ర, గాజె నరేష్ గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.

# సమష్టిగా పని చేయండి మరిపెడ మున్సిపల్ బీఆర్ఎస్ దే

**-మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్**



**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా ,మరిపెడ మండల కేంద్రం :-జనవరి 7.**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మరిపెడ పురపాలికలోని 15 వార్డులతో పాటు చైర్మన్ స్థానం బీఆర్ఎస్ సునాయాసంగా గెలుచుకోనుందని మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా గ్రంథలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన మునిసిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు సునాయాసంగా గెలిచారని స్పష్టం చేశారు. అదే స్ఫూర్తి తో పురపాలక ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని కోరారు. నిత్యం ప్రజలకు అందుబాటు లో ఉండే నాయకత్వం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకత్వ మే నని స్పష్టం చేశారు. మరిపెడ మున్సిపాలిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి కోట్లాది రూపాయలతో సుస్థిరమైన అభివృద్ధి చేయటం జరిగింది అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఇండోర్ స్టేడియం తలమానికంగా మారిందని, మున్సిపల్ పార్కు, మరిపెడ ఎస్సీ కాలనీ లో వ్యాయామ శాల, పల్లె, పట్టణ ప్రగతి పనులు, సెంట్రల్ లైటింగ్ తో మరిపెడ దేదీప్యమానంగా కాంతులీ నిందని తెలిపారు. చేసిన ప్రగతి ని ప్రజల ముందు ఉంచి ఓటర్లను అభ్యర్థించాలని కోరారు.మరిపెడ పురపాలిక సునాయసంగా బీ ఆర్ ఎస్ పార్టీ గెలవనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథలయం మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, డీ ఎస్ రవి చంద్ర, ఆయుబ్ పాషా, గంట్ల మహిపాల్ రెడ్డి, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, పానుగోతు వెంకన్న, సయ్యద్ లతీఫ్, మక్సుద్ద్, దిగజర్ల శ్రీనివాస్, గోల్కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యలు సాధించాలి

**- కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్**



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 7:**
బండలింగాపూర్ మరియు రాజేశ్వ ర్ రావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్స్ ను మెట్‌పల్లి లోని నరేంద్ర జూనియర్ కళాశాలను సందర్శించి న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుం ట్ల సంజయ్.ఈ సందర్భంగా ఎమ్మె ల్యే సంజయ్ మాట్లాడుతూ రాను న్న రెండు మూడు నెలల్లో పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు మొ బైల్ ఫోన్లకు దూరంగా ఉండి, పూర్తి గా చదువుపై దృష్టి సారించాలని సూచించారు.భారతదేశం ఇంకా అ భివృద్ధి చెందుతున్న దేశమేనని, చై నా, అమెరికా వంటి దేశాలు విద్యా ఉసాంకేతిక రంగాల్లో వేగంగా ముం దుకు దూసుకుపోతున్నాయని పే ర్కొన్నారు.అలాంటి దేశాలతో పోటీ పడాలంటే మన విద్యార్థులు క్రమశి క్షణ, పట్టుదలతో చదవాలని పిలు పునిచ్చారు.కులం, మతం అనే తే డాలు లేకుండా అందరూ సమాన మేనని, సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవడమే ని జమైన విజయం అని తెలిపారు. ఇటీవల గ్రామాల్లో జరిగిన ఎన్నిక లు కులం ఆధారంగా ఓటింగ్ జరి గిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇకపై అలా కాకుండా భవిష్యత్ లో మం చి వ్యక్తిత్వం, సేవాభావం ఉన్నవా రిని చూసి నాయకులను ఎన్నుకో వాలని సూచించారు.నేటి విద్యార్థు లు నిజంగా స్వర్ణయుగంలో ఉన్నా రని, తమ చదువుకునే రోజుల్లో క రెంట్ వంటి మౌలిక వసతులు కూ డా లేవని గుర్తు చేశారు.ప్రస్తుతం ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మంచి విద్యను అభ్య సించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు హితవు పలికారు.రానున్న పరీక్షలను దృష్టి లో పెట్టుకొని విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం నింపే ఉద్దేశంతో ప్రత్యేకంగా కళాశాలను పాఠశాలలను సంద ర్శించడం జరిగిందని ఎమ్మెల్యే సం జయ్ తెలిపారు.

# మెట్‌పల్లిలో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గుండె వైద్య శిబిరం





**అక్షర వేదం/కోరుట్ల జనవరి 7:**
ప్రజల్లో పెరుగుతున్న గుండె సం బంధిత వ్యాధులపై అవగాహన క ల్పిస్తూ, స్థానికంగా నాణ్యమైన కా ర్డియాలజీ సేవలు అందించేందుకు హైదరాబాద్ హైటెక్ సిటీ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెట్‌పల్లి లోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో గుండె వ్యాధులపై ప్రత్యేక వైద్య కా ర్యక్రమం నిర్వహించబడింది. ఈ కా ర్యక్రమంలో ప్రముఖ సీనియర్ ఇం టర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నితిన్ అన్నారపు పాల్గొని, గుండె సమస్యలతో బాధపడుతున్న రో గులను పరీక్షించి అవసరమైన వై ద్య సలహాలు మరియు మార్గదర్శ కత్వాన్ని అందించారు. మెట్‌పల్లి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే ని పుణుల సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కా ర్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ని ర్వాహకులు తెలిపారు. ఈ సంద ర్భంగా డాక్టర్ నితిన్ అన్నారపు మాట్లాడుతూ, "గుండె జబ్బులు ఉ న్నవారు లేదా గుండె సంబంధిత ల క్షణాలు కనిపించే వారు సరైన స మయంలో నిపుణుల సలహా తీసు కోవడం ఎంతో కీలకం నడిచేటప్పు డు ఆయాసం రావడం, ఛాతిలో భారంగా అనిపించడం, దవడ లే దా చేతులకు నొప్పి వ్యాపించడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయ కూడదు. ముఖ్యంగా బీపీ, షుగర్, అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు క్రమం తప్పకుండా గుండె పరీక్షలు చేయిం చుకోవాలి. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా అనేక మంది రోగులు ప్ర యోజనం పొందారని, భవిష్యత్తు లో కూడా ఇటువంటి వైద్య సేవ లను కొనసాగిస్తామని మెడికవర్ హాస్పిటల్స్ ప్రతినిధులు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు బీజేపీ నేత డాక్టర్ రఘు పరామర్శ



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 7:**
బీజేపీ రాష్ట్ర నాయకులు, నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకులు డాక్టర్ చిట్నేని రఘు బుధ వారం పలువురు బాధిత కుటుం బాలను పరామర్శించారు. మెట్ ప ల్లి బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు బొడ్ల రమేష్ తండ్రి బొడ్ల చిన్న గం గారాం ఇటీవల మృతి చెందగా బీ జేపీ రాష్ట్ర నాయకులు, నిత్యసా యి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకు లు డాక్టర్ చిట్నేని రఘు వారి కు టుంబ సభ్యులను పరామర్శించా రు. మెట్ పల్లి పట్టణంలోని వారి ని వాసంలో ద్వాదశ దినకర్మ కార్యక్ర మానికి హాజరై స్వర్గీయ బొడ్ల చి న్న గంగారాం చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఆయన మృ తికి గల కారణాలను అడిగి తెలు సుకున్నారు. మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆ త్మకు శాంతి చేకూరాలని కోరారు. అదేవిధంగా మెట్ పల్లి ఫ్రెండ్స్ వె ల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకు లు సురిగి శ్రీనివాస్ ఇటీవల మా తృవియోగం చెందగా వారి కుటుం బ సభ్యులను సైతం బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతల శ్రీకర్ గౌడ్, బీ జేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ తుకారాం గౌడ్ పాల్గొన్నారు

# కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండేలా సమ్మక్క దీవెనలు ఇవ్వాలి: ఎమ్మెల్యే





**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి 07**
గోదావరి నది ఒడ్డున ఉన్న పవిత్రమైన సమ్మక్కఉసారలమ్మ గద్దెల పునఃప్రారంభ కార్యక్రమం జాతర కమిటీ సభ్యులు, పూజారుల సమక్షంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దంపతులతో కలిసి హాజరై, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. దాదాపుగా 7 కోట్ల రూపాయల వ్యయంతో, సింగరేణి, ఎన్టీపీసీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో కోల్ బెల్ట్ కొంగుబంగారం గోదావరిఖనిలో నూతనంగా సమ్మక్కఉసారలమ్మ గద్దెలను ప్రతిష్టాత్మకంగా నిర్మించి, గద్దెల ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా, భక్తులను ఆకట్టుకునే విధంగా అత్యంత సుందరంగా అభివృద్ధి చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్ తరాలకు శాశ్వత ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచేలా ఈ గద్దెల పునఃనిర్మాణ పనులు చేపట్టామని, రాబోయే సమ్మక్కఉసారలమ్మ జాతరను లక్షలాది భక్తులు హాజరయ్యేలా సమగ్ర ఏర్పాట్లతో, అద్భుతంగా నిర్వహించనున్నామని తెలిపారు. జాతర సందర్భంగా ఏర్పడే ఆకస్మిక జనసంచారం, భక్తుల భద్రత, తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రముఖులు, జాతర కమిటీ, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రుద్రసహిత శత చండి యాగానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆహ్వానించిన సామాజికవేత్త శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట జనవరి 07(అక్షరవేదం)**
బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో నిర్వహించనున్న శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహోత్సవానికి రావాల్సిందిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని నిర్వాహకులు కోరారు. బుధవారం జనగామలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొన్నే గ్రామానికి చెందిన సామాజికవేత్త,బిఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామంలోని శ్రీ మినలాపురం హనుమంతరావు పంతులు ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన ఈ చండీయాగ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుందని. ఈ సందర్భంగా కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ..యాగం రోజున నిర్వహించే పూర్ణాహుతి,ఆశీర్వచనం మరియు అన్నదాన కార్యక్రమానికి హాజరుకావాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, తప్పకుండా కార్యక్రమానికి వస్తానని హామీ ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లసిద్ధి రాములు,తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రధానోపాధ్యాయులు పాపయ్య**




**అక్షర వేదం/మహాముత్తారం, జనవరి 7:**
మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రధానోపాధ్యాయులు పాపయ్య ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్, తడండ్ల సంపత్, ఆలం మల్లేష్, రాజేందర్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ యువకులు



**అక్షర వేదం/మంథని,జనవరి 7:**
పెద్దపల్లి జిల్లా మంథనిలో 300 గ్రాముల గంజాయితో ఇద్దరు యువకులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన ఘటన బుధవారం రోజున వెలుగులోకి వచ్చింది. మంథని పట్టణ పరిధి మల్లెపల్లి ప్రభుత్వ డిగ్రీ వద్ద ఇద్దరు యువకులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం మేరకు మంథని పోలీస్‌లు గంజాయి సేవిస్తున్న యువకుడుతో పాటు మరో యువకుడిని పోలీస్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. యువకుల నుండి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం పరుచుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. వీరికి గంజాయి ఎక్కడి నుండి వచ్చింది. ఎవరు సప్లై చేశారు. ఇంకా వీరి వెనుక ఎవరు ఉన్నారనే కోణంలో పోలీస్ లు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి వెనకాల బలమైన శక్తులు ఉన్నాయా. అనే కోణంలో కూడా స్థానిక ప్రజల నుండి పలు అనుమానాలను రేకేత్తిస్తున్నాయి. 300 గ్రాముల గంజాయి పట్టుబడడంతో మండల వ్యాప్తంగా చర్చకు దారి తీస్తుంది. దీనికి సంబందించి పోలీస్ లు అధికారంగా మరిన్ని వివరాలు వెల్లడించాల్సి ఉంది..

# పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ను సన్మానించిన డీపీఓ వీరబుచ్చయ్య





**అక్షర వేదం:జనవరి 07,రామగిరి**
బుధవారం రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డీపీఓ వీరబుచ్చయ్య సందర్శించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షమ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని డీపీఓ వీరబుచ్చయ్య సూచించారు. అనంతరం డీపీఓ వీరబుచ్చయ్య ను సర్పంచ్ చిందం మహేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ కార్యదర్శి బుక్యే ప్రేమలత పాల్గొన్నారు.

# ముఖచిత్ర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ప్రముఖులు మేధావులు

**- అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్**



**అక్షర వేదం వనపర్తి:**
జిల్లా మేధావులు,ప్రముఖుల చేతుల మీదుగా వనపర్తి ముఖచిత్ర క్యాలెండర్ ఆవిష్కరణ ప్రజల నుండి, ప్రముఖుల నుండి విశేష స్పందన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వనపర్తి చరిత్రపై ముఖచిత్ర క్యాలెండర్ అద్భుతంగా రూపుదిద్దుకుంటూ ప్రజల మన్నన చురగొంటూ , భావితరాల విద్యార్థులకు చరిత్రను చూపుతూ వస్తుందని, క్యాలెండర్ ద్వారా వనపర్తి చరిత్రను తెలపడం ఒక అద్భుతమని మేధావులు టీచర్లు తదితరువర్గాలు మెచ్చుకుంటున్నారని, రాబోవు తరాలకు అఖిలపక్ష ఐక్యవేదిక మార్గం చూపిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. కొత్తకోట ప్రజా సంఘాలు, వనపర్తి జడ్..పి..హెచ్..ఎస్ ( బి ) ఉపాధ్యాయులు, ప్రముఖులు వివిధ వర్గాలు క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# ఎర్రజెండాలు అన్నీ ఏకం కావాల్సిన సమయమిది....

**ప్రజలకు, దేశానికి సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే పార్టీల అవసరం ఉంది...**




**అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా కేంద్రం:-జనవరి 7.**
రాజ్యాంగాన్ని రక్షంచుకుందాం...! మన భారతదేశాన్ని సెక్యులర్ దేశంగా కాపాడుకుందాం...

-మహబూబాబాద్ లో సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా జరిగిన సెమినార్ లో తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్, ఐజేయు జాతీయఅద్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి.. సిపిఐ జిల్లాకార్యదర్శి విజయసారధిరెడ్డి అద్యక్షతన జరిగిన ఈ.. సెమినార్ లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ రావు, జిల్లా సహాయ కార్యదర్శులు అజయ్ సారధిరెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్., సీనియర్ జర్నలిస్ట్ లు ప్రభాకర్, ఉదయధీర్ తదితరులు పాల్గొన్నారు..

# డిప్యూటీ కాదు..! క్యాబినెట్టే...!!!



**అక్షర వేదం/హైదరాబాద్ :- జనవరి 7.**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఈరోజు ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ఆత్మీయసంభాషణ.
నేటితో ముగిసిన అసెంబ్లీ సమావేశాలు..!
ఈ..సారి కూడా డిప్యూటీస్పీకర్ ఊసే లేకపోవడంతో... డాక్టర్ రాంచందర్ నాయక్ కు మంత్రి పదవి ఖాయం అంటూ బలమైన అంచనాలు, ఈ..నెలలోనే మంత్రి పదవి వరించనుందంటూ జోరుగా ఊహాగానాలు...

# గోదావరి పుష్కరాలకు ముందస్తు ప్రణాళికలు



**అక్షర వేదం/ జైపూర్**
2027లో గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. జైపూర్ మండలంలోని వేలాలలో గోదావరి పుష్కరాలు 2027 లో నిర్వహించేందుకు కేంద్ర బృందం స్థానిక గ్రామంలో పర్యటించారు. ఈవై కన్సల్టెన్సీతో , బి జైదీప్ , త్రీహిమ్ కన్సల్టెంట్స్ కలిసి గోదావరి తీరంలోని పుష్కర ఘాట్ ను పరిశీలించారు. వేలల గట్టు మల్లన్న స్వామి భక్తుల రాక కోసం స్నాన ఘాట్ల విస్తరణ, ప్రత్యేక సౌకర్యాల ఏర్పాట్లు, టెంట్లు, మహిళల కోసం ప్రత్యేక వసతుల బలోపేతం చర్యల విషయమై ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వనజా రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ విద్యాసాగర్,గ్రామ సర్పంచ్ దేగ స్వప్న, ఉప సర్పంచ్ సుందిళ్ల రాజలింగు, కార్యదర్శి రాకేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేగ నాగేష్, గ్రామ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# టీఎస్ పి ఆర్ టి యు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**అక్షర వేదం /మహాముత్తారం ,జనవరి 7:** మహా ముత్తారం మండలంలో పిఆర్టియు మండల శాఖచే రూపొందించబడ్డ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను మహాముత్తారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ దండు శ్రీనివాస్ ,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నిశాంత్ ,మండల విద్యాధికారి మందల రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిఆర్టియు మండల శాఖ అధ్యక్షులు భూక్య రవి నాయక్. ప్రధాన కార్యదర్శి అజ్మీర రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షమమే ధ్యేయంగా పిఆర్టియు సంఘం పనిచేస్తుందని ఉపాధ్యాయులకు త్వరలోనే పెండింగ్ డీఏలు, పిఆర్సి అందేలా సంఘం ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అతిపెద్ద సంఘంగా పేరు ప్రఖ్యాతి గడించిన పి ఆర్ టి సంఘం ఎల్లవేళలా ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. అంతకుముందు ములుగు పల్లె ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర క్యాలెండర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కైరిక సాంబశివరావు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ క్యాలెండర్ ఆకర్షణీయంగా రంగుల మయంగా ఉన్న క్యాలెండర్ లో ఆప్షనల్ హాలిడేస్ జనరల్ హాలిడేస్ వివిధ పండుగల గురించి పూర్తిగా ఇవ్వడం జరిగిందని అతిథులు దండు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సురేందర్ , పిఆర్టియు సంఘం రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రాజేంద్రప్రసాద్ ,పెనుకుల యాదగిరి ,

# మృతిలోనూ మానవత్వం..!





**దేహదానంతో జీవనార్థం చెప్పిన ఆర్తి నరసింహస్వామి జీవితం**

**అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**

**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి07** జీవితం ఎంత పొడవుగా సాగిందన్నదికన్నా అది సమాజానికి ఎంత వెలుగు పంచిందన్నదే అసలైన కొలమానం. ఆ వెలుగును తన చివరి శ్వాస వరకూ తీసుకెళ్లిన వ్యక్తి ఆర్తి నరసింహస్వామి. రిటైర్డ్ హెడ్‌మాస్టర్ అయిన నరసింహస్వామి తన జీవితమంతా విద్య, విలువలు, వినయం.. ఈ మూడు సూత్రాలనే మూలధనంగా చేసుకున్నారు. మాదాపూర్‌లోని పి.పి. రెడ్డి ఆశ్రమంలో ప్రశాంత జీవితం గడుపుతూ వచ్చిన ఆయన అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని నాగోల్ నక్షత్ర ఆసుపత్రిలో చికిత్స పొందారు. చివరకు బుధవారం ఉదయం 8 గంటలకు ఆయన నిశ్శబ్దంగా కన్నుమూశారు.కానీ ఆ మౌనం ఒక మహత్తర సందేశాన్ని మిగిల్చింది.

**చివరి కోరిక.. సమాజానికి ఉపయోగం...**

మరణం సమీపిస్తున్న వేళ నరసింహస్వామి మనసులో ఒకే ఆలోచన..“ఈ దేహం వృథ కాకూడదు. విద్యార్థులకు, వైద్య విద్యకు ఉపయోగపడాలి.”ఆ ఆశయాన్ని కుటుంబ సభ్యులు మాటలకే పరిమితం చేయలేదు. కన్నీళ్ల మధ్యే ఒక గట్టి నిర్ణయం తీసుకున్నారు. ఆయన పార్థివదేహాన్ని మేడ్చల్‌లోని మెడిసిటీ మెడికల్ కాలేజీకి దానం చేయాలని నిర్ణయించారు. కుమారుడుఉకోడలు ఆర్తి ప్రద్యూతన్ఉమీనాక్ష, కుమార్తెలుఉఅల్లుళ్లు ప్రసన్న, విద్యాసాగర్, ప్రణీతఉఫణీందర్, సోదరులు ఆర్తి రవీందర్, సంపత్ కుమార్, వెంకట విద్యాసాగర్, చెల్లెల్లు నిర్మలాదేవి, కృష్ణకుమారి, మనుమలు అరిహంత్, ప్రకర్ష, శ్రీహాసుఅందరూ కలిసి ఆ నిర్ణయాన్ని కార్యరూపం దించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు, వ్యవస్థాపకులు టి. శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో దేహదానం పూర్తయ్యింది.

**దేహదానం ఈ కుటుంబానికి కొత్త కాదు...**

నరసింహస్వామి దేహదానం ఒక్కటే కాదు.. ఇది ఒక పరంపర.2019లో ఆయన సతీమణి శ్రీలతాదేవి నేత్ర, దేహదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. అంతకుముందు ఆయన తండ్రి నారాయణస్వామి శరీరదానం చేశారు. తమ్ముడు భార్య నిర్మలాదేవి శరీరదానం కూడా ఈ కుటుంబ మానవతా ప్రయాణంలో మరో మైలురాయి. ఈ విషయం గుర్తు చేస్తూ సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ...

“ఉపయోగపడే శరీరం వృథ కాకూడదన్న ఆలోచన మాటల్లో కాదు౦ ఈ కుటుంబంలో కార్యరూపంలో కనిపిస్తుంది. ఒకే కుటుంబం నుంచి నలుగురు శరీరదానాలు అంటే అది అసాధారణ మానవత్వం” అని అన్నారు.

**వైద్య విద్యకు అమూల్య దానం...**

మెడిసిటీ మెడికల్ కాలేజీ అనాటమీ విభాగాధిపతి డాక్టర్ దేవి మాటల్లో కృతజ్ఞతలు స్పష్టంగా వినిపించాయి.

“నరసింహస్వామి దేహం వైద్య విద్యార్థులకు జీవంత పాఠంగా నిలుస్తుంది. అనేక మంది భవిష్యత్తు వైద్యులకు ఇది దిశానిర్దేశం చేస్తుంది. ఈ మహత్తర దానానికి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు” అని తెలిపారు. ఆ క్షణంలో పలువురు వైద్య విద్యార్థులు దేహదాతకు నివాళులు అర్పించారు. వారి కళ్లలో కనిపించిన గౌరవయదేహదానం ఎంత విలువైనదో మౌనంగా చెప్పింది.

**మానవత్వానికి చిరునామా....**

ఈ కార్యక్రమంలో పరాంకుశం విజయకుమార్, టి. సనత్ కుమార్, పి. శ్రీధర్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అలాగే సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డా. మేరుగు భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ఈ కుటుంబాన్ని ప్రశంసించారు.నరసింహస్వామి జీవితం ఒక ఉపాధ్యాయుని కథ మాత్రమే కాదు మరణానంతరం కూడా సమాజానికి ఉపయోగపడేలా జీవించవచ్చని చెప్పిన ఒక మానవత్వ పాఠం.

# జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు



**అక్షర వేదం/మంథని,జనవరి7:** తెలంగాణ ప్రభుత్వం రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రమాదాల నివారణకై బుధవారం రోజున మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో,ఎగ్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రమాదాల నివారణపై ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థిని,విద్యార్థులకు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించడం జరిగింది.18 సంవత్సరాల లోపు వారు డ్రైవింగ్ చేయవద్దని,రాష్ డ్రైవింగ్ చేయవద్దని,హెల్మెట్ ధరించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని,సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కల్పించడం జరిగింది.ప్రమాదం జరిగిన వెంటనే వీడియోలు తీయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకు వెళ్తే బ్రతికే అవకాశం ఉంటుంది.తదుపరి విద్యార్థుల చేత సమిష్టిగా అందరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్,నిఖిల్ రెడ్డి,పిఇటి రవి,కళాశాల ప్రిన్సిపల్,హెడ్మాస్టర్లు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..

# జిల్లాస్థాయిలో మోడల్ ఉమెన్స్ ఎడపల్లి గ్రామపంచాయతీగా ఎంపికైన సర్పంచ్ మోతే నీల రాణి సాంబయ్య

**అక్షర వేదం/మహాదేవపూర్ , జనవరి 7:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ పంచాయతీ పూణే వేదికపై మన గ్రామం ప్రతిభజిల్లా స్థాయిలో మోడల్ ఉమెన్స్ గ్రామ పంచాయతీగా ఎంపికై మన గ్రామం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించింది.ఈ సందర్భంగా మా గ్రామ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య నిఅధికారులు మహారాష్ట్ర రాష్ట్రం పూణే పట్టణానికి తీసుకెళు న్నారు.పూణేలో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక సమావేశంలోమహిళా సాధికారత, గ్రామాభివృద్ధి,ఉత్తమ పాలన విధానాలపై విస్తృతంగా చర్చలు జరగనున్నాయి.ఈ



సమావేశానికి మన రాష్ట్రం నుంచి మొత్తం 13 మంది ఎంపికైన ప్రతినిధులు పాల్గొననున్నారు. మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం, బాలికల విద్య, మహిళల భద్రత,ఆరోగ్యం, పరిశు భ్రత వంటి రంగాల్లో మా గ్రామంలో అమలవుతున్న కార్యక్రమాల ఫలితంగా ఈ గుర్తింపు లభించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పూణే వేదికపై మన గ్రామ అభివృద్ధి నమూనాను వివరించే అవకాశం రావడం మా గ్రామానికి మాత్రమే కాకుండా మొత్తం జిల్లాకే గర్వకారణంగా నిలుస్తోంది. ఈ ఎంపికపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య ని పలువురు అభినందించారు.

# చెకుముకి రాష్ట్రస్థాయి సైన్సు సంబరాల కార్యక్రమంలో మంథని విద్యార్థుల ప్రతిభ



**అక్షర వేదం/మంథని,జనవరి 7:** కరీంనగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల కార్యక్రమం లో పాల్గొని ద్వితీయ స్థానం పొంది విజేతలు గా నిలిచిన మంథని గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు.విక్రాంత్,మనిచరణ్,శ్రతి జన విజ్ఞాన వేదిక పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చెకుముకి పెద్దపల్లి జిల్లా నిర్వహణ కమిటీ కన్వీనర్ లక్ష్మణ్,కమిటీ జిల్లా బాద్యులు డానియల్ కాను,గంటి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి దశలో శాస్రియ దృక్పథం ఏర్పారుచుకొని అవగాహనతో కూడిన అభ్యాసం చెకుముకి పరీక్షలు నెరవేరుస్తాయని అన్నారు.అలాగే రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచి స్కూల్ కు,జిల్లాకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమం లో గైడ్ టీచర్స్ శ్రీకాంత్,శంకర్ లతో పాటు,ఉపాధ్యాయలు భరత్ రెడ్డి,శ్రీనివాస్,కుమార్,పద్మ తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో పాలాభిషేకం

**అక్షర వేదం:జనవరి 07,రామగిరి** బుధవారం రామగిరి మండలం,పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీలో వెలసిన శ్రీ శివ వీరబ్రహ్మేంద్ర స్వామి, అభయాంజనేయ స్వామి ఆలయానికి ప్రభుత్వం తరపున దూపఉదీప పథకం వర్తింపజేసినందుకు గాను,తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు రామగిరి మండలం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మచారి చెప్పినట్టుగానే ఈ ప్రాంత శాసన సభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ ప్రాంతానికి నిజమైన అభివృద్ధి ప్రదాత అని పేర్కొన్నారు.విశ్వబ్రాహ్మణులందరూ కలిసి శ్రీధర్ బాబు ను కోరిన విషయాన్ని గుర్తు చేస్తూ,తాను ప్రభుత్వంలో లేకపోయినా కూడా ప్రజల కోరిక మేరకు ఆలయ అభివృద్ధికి సహకరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.ఆలయానికి వచ్చిన సందర్భంగా ధూప,దీప,నైవేద్యం విషయమై శ్రీధర్ బాబు ను



కోరడం జరిగిందని తెలిపారు.ఈ అంశంపై బ్రహ్మచారి,సుధాకర్ రెండు సార్లు తనను కలిసి తన దృష్టికి తీసుకువచ్చారని,వారికి తగిన మార్గనిర్దేశం చేసి,మంత్రి తో మాట్లాడుతానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.వారి నిరంతర శ్రమ, ఫాలోఅప్ వల్లే ఈ రోజు ధూపఉదీపఉనైవేద్యం మంజూరు కావడం జరిగిందని పేర్కొన్నారు.ఇది ఒక్క తన కృషి మాత్రమే కాదని,పన్నూరు గ్రామ సర్పంచ్ చిందం మహేష్,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు,పూజారి బ్రహ్మచారి అందరి సమిష్టి కృషి ఫలితమేనని తెలిపారు.ధూపఉదీపఉనైవేద్యం మంజూరు చేయించిన మంత్రివర్యులపై భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు.అలాగే మెయిన్ రోడ్ నుండి ఆలయం వరకు రోడ్డు విషయంలో కూడా పలుమార్లు తమ దృష్టికి తీసుకువచ్చారని,భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రొసీడింగ్స్ మార్పు చేసి పన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం మహేష్, అధికారులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి పనిచేశారని పేర్కొన్నారు.శ్రీధర్ బాబు అండదండలతో ఈ రోజు సీసీ రోడ్డు,ధూపఉదీపఉనైవేద్యం కార్యక్రమాలు విజయవంతమయ్యాయని,రాబోయే రోజుల్లో ఆలయానికి కాంపౌండ్ వాల్ కూడా ఏర్పాటు చేయబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ చిందం మహేష్ గెలుపులో విశ్వబ్రాహ్మణుల భాగస్వామ్యం ఉందని పేర్కొంటూ,అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ వెంటే నిలబడి,పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.శ్రీధర్ బాబు పై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని,ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరగాలని ప్రార్థిస్తూ,ఈ పాలాభిషేక కార్యక్రమాన్ని బ్రహ్మచారి, సర్పంచ్,వార్డు సభ్యురాలు, విశ్వబ్రాహ్మణులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి నిర్వహించినందుకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.